
తెలుగుకళా సమితి (న్యూజెర్సీ) వారి 1986 మినీ కథల పోటీలో రు.250/-లు బహుమతి పొందిన కథ

# ఏ జో హై జిందగీ

శివల జగన్నాధరావు



ఆకాశం ఇంకా ఒక్క పిసరు కూడా తెల్ల బడలేదు. చీకటింకా బోలెడు వుండనే వున్నది. అయినా కేశవ పంతులు ఎవరో తన్ని లేపినట్టు నిద్దట్లోంచి లేచిపోయే డవాళ.

లేస్తూనే అతను పళ్ళు పరపరా తోమేస్కుని, పెళ్ళాం దగ్గరకెళ్ళేడు. రత్నం దళసరి దుప్పట్లో మూడంకేస్కుని పడుకున్నదాన్ని, తుంటిమీదోటి చరిచి లేపేడు. "ఇదిగోనే, నా రతనం! వజ్రం! లేలే! ఇవాళేంటో మర్చిపోయేవా? అల్లతద్దే! నిన్నరాత్రి ఏం అనుకున్నాం? మూడోగంట కొట్టకుండా లేవాలనుకోలేదూ?"

రత్నం మూలిగితే, దుప్పటి లాగేసేడు కేశవ పంతులు. కప్పేడు నిద్దరకి చెదిరిపోయిన, ఆ సలభయి అయిదేళ్ళ సౌందర్యాన్ని, మూడేపోట్లు, మూడే ముద్దులు తాకగానే, మురిపెంగా విసుక్కుంటూ లేచి నించున్నాది. "అబ్బ! ఛీ! మీరు మరీనూ!"

ఆ తర్వాత ఆ ఇద్దరూ వాళ్ళ ఇద్దరు పిల్లల్నీ లేపేసేరు. పద్మాలయం, రాజేంద్రప్రసాదూ లేచి, అంతాకల్సి ఇంటిని దీపాలతో, హడావుడితో నింపేసేరు. వుట్టికింద ముద్ద తిన్నారు. వుయ్యాలూగేరు. సావట్లో తాళ్ళాడు ఓ వుయ్యాల దిట్టంగా కట్టివుంచేరు. కేశవ పంతులికి ప్రతీ అల్లతద్దికీ, వుయ్యాలూగడం పరథా. తనకూపమనీ, రత్నాన్ని వూపమంటాడు. ఆవిణ్ణే కూచోపెట్టి తనూపుతాడు.

తలంటోస్కుని, దేవుడికి దీపాలూ, దణ్ణాలూ పెట్టుకున్నారు.

ఆ రోజంతా వుపవాసాలే, కేశవపంతులు మూడో మారు కాఫీతాగి, ఆఫీసుకెళ్తూ, ఆరోమారామెని చెప్పేడింట్లో. "అమ్మి ఎర్రగా కారాలి జార్త! నేను వేగరవే వొచ్చేస్తాన్లే!"

"మీకంటె ముందర చంద్రుడు రాడుగాని, ఇంక వూర్కోండి" అంది రత్నం కాస్త విసుగుతో.

అన్నట్టే కేశవపంతులు సాయంత్రం అయిదో గంట కల్లా ఇంటి ముందున్నాడవాళ. ఇంట్లో భార్యని, కూతుర్ని వెంటబెట్టసాగాడు. అలా తొందర పెయ్యందే తోచదతనికి. జీవితం అంటే తొందర, వేగం, హడావుడి, చేతినిండా పని వుండి తీరాలి అని కేశవ పంతులు అభిప్రాయం. వచ్చేంత పనేదో వుండాలి ప్రతి మనిషికి. అది కాస్తంతా మంచిదీ, మనస్సుని సంతృప్తి పరిచేది అయి వుండాలన్నదాయన సిద్ధాంతం.

ఆ మధ్య రత్నం తమ్ముడు ముకుందం వాళ్ళింటి కేదో పనిమీదొచ్చి వారం రోజులున్నప్పుడు, మాటలాడ్తుంటే, పండగలు, పబ్బాలు, నోములూ, వ్రతాలూ వాటి చర్చ వచ్చింది. "ఏప్పే! ఏదో ఆ కాలంలో ధరలన్నీ తక్కువ గనక, అనేకమంది కాస్తుపాస్తుయుండేవి గనకా. ఈ వాదస్తాలన్నీ షష్టపూర్తిగా చేసే వారుగాని... ఈ రోజుల్లో ఇవన్నీ అక్కర్లేదు, బావా! అసలు దండుగ కూడా! ఏదో ఇంత తిండీ, బట్టలే సంపాయించేదేదో హారతి కర్పూరం అయిపోతే, ఈ పండుగలు, నోములూ ఏవిటింక? "అని ఉపన్యాసం ఇచ్చేడు ముకుందం.

అతనింకా ఇలా అన్నాడు. "అయినా నా

పిస్తుందీ... చంద్రుడు ఒక మండలం! ఈ భూమి లానే అదీనూ! అక్కణ్ణించీ అది దాఖలాగా రాళ్ళూ, మట్టి వాళ్ళే తెచ్చినా, మీరింకా, చంద్రుడికి మహాత్యం, ఆధిక్యతా అవీ ఇస్తున్నారేవిటి? చంద్రుణ్ణి చూసీ అక్షింత లేసేయ్యడం ఏంటి? కొండెక్కి రావడం ఏవిటి? కోటి వేలు తేవడం ఏవిటి?''

ఇంక ఆ మాటలు ఆలకించలేక, ''ఆగవయ్యా!'' అన్నాడు కేశవ పంతులు. ''మాడబ్బాయ్! నువ్వు చెప్పే దంతా ఏమోగానీ... నాకు మాత్రం మన ఆచారాలు, సంప్రదాయాలు అంటే వల్లమాలిన ఇష్టం సుమా! వాటిని చేయడంలో, జరుపుకోడంలో ఎంత సంతోషం, సంతృప్తి వుందో? నీకేం తెల్సు? మాకది తెల్సు! పోతే ధరలు! ఖర్చు అంటావా? వున్నంతలోనే చేస్కుంటాం! పూర్వం అట్లతద్దికి మనిషి పది అట్లు తింటే, ఇప్పుడు మూడే తింటాం!''

ముకుందం మూసిన నోరు, మరింక తెరవ లేదు.

కేశవ పంతులు కూతురు పద్మాలయం పెళ్ళయ్యేం దాక పుట్టింట్లో, తల్లితోపాటు నోములు నోచుకుంది. పెళ్ళయ్యేక అత్తింట్లో ఆ సంబరం జరగలేదు. అత్తగారు పరమ గొంటియా మనిషి. మొగుడు పట్టినంగిరి మనిషి. అతడికి పెళ్ళాం కొంగో, తల్లి చెంగో ఏదో ఓటుం డాలి! ఎటుగాలేస్తే అటువెళ్ళిపోతాడు, తండ్రితో తన గోడు చెప్పుకుంది పద్మాలయం. ''అదేవిటే? నోములు చేస్తే ఎంత డబ్బయిపోతుందే?'' కేశవ పంతులు వాపోయాడు. ''నీకు తెలీదు నాన్నా! ఆవిడ అన్నం కూడా కొల్చి పెడ్తుంది!'' అంది పద్మాలయం. పోనీ తమ ఇంటికి కూతుర్ని పంపమన్నాడు కేశవ పంతులు. ''వస్తే పంపను!'' అని ఆవిడ జవాబు.

కేశవ పంతులుకిప్పుడు రోజులు బరువుగా, కాంతి హీనంగా కళవెళ పడుతూ కనిపిస్తున్నాయి. భార్యతో తను చేసే సరససల్లాపాలు లేవిప్పుడు. ''ఏదో వున్నా వంటే వున్నాం. తిన్నావంటే తిన్నాం'' అన్నట్టున్నారు.

ఆ అట్లతదియనాడు కేశవపంతులు, ఆకాశంలో చంద్రుణ్ణి చూసి, ''నువ్వు నిజంగా మట్టీ, రాళ్ళేనా? అయితే, నీ బతుకూ, మా బతుకులూ ఒక్కలాగే వున్నాయన్నమాట అయితే'' అని వాపోయేడు.

రత్నం ఆ సంక్రాంతినాడు, వాకిట్లో రథం ముగ్గు వేస్తూ, గుండెపోటొచ్చి, ముగ్గులో పడి, ప్రాణం విడిచింది. ''రథం ముగ్గేసేవు! దేవుడు నిన్ను ఆ రథం మీదే తీసుకుపోయేడే! రత్నం!'' అని ఆవురుమన్నాడు కేశవ పంతులు.

పండగ వెళ్ళింది.

పంతులింటి నిండీ కళాకాంతులెళ్ళిపోయేయి.

వీధి అరుగుమీద మఠం వేసుక్కూచున్నాడవాళ కేశవ పంతులు. రాజేంద్ర ప్రసాదుకి పెళ్ళయింది. పందిరి పెళ్ళికాదు. దండలపెళ్ళి, ప్రేమ దండలు మెళ్ళో వేస్కుని వచ్చి, తండ్రికి దండం పెట్టేడు రాజేంద్రప్రసాదు పెళ్ళంతో.

కోడలు తారకి కోటి కోర్కెలు. వాట్లో కొన్ని వుద్యాపనలూ. వుపవాసాలూను.

వులిక్కిపడ్డాడు కేశవపంతులు.

''వొద్దు తల్లీ! నా మడులూ, తడులూ నన్ను వెక్కిరించేయి! కూతురలా, పెళ్ళం ఇలా! రెండు విధాలా దూరం అయిపోయారు! సంప్రదాయాలూ! ఆచారాలు జెల్లకొడ్తాయనుకోలేదు నన్ను! మరి నువ్వా ఆ దోవనపోతానంటున్నావ్! నాక్కు బెంగ, భయంగా వుంది!'' కళ్ళు తుడుచుకున్నాడు.

తార నవ్వేసింది. దేన్నీ మనం శాసించలేం! ఇది జీవితం! నా ముచ్చటకే అవాంతరం రాదనే అనుకొంటున్నాను'' అన్నది.

** ** **

భోగిమంట దగ్గర మనుమరాలితో ముడుచుక్కూచుని చలికాచుకొన్నాడు కేశవ పంతులు.

విజయకి భోగి పళ్ళుపోస్తూంటే పక్కన్నుంచుని కళ్ళారా ఆ దృశ్యాన్ని తన మనసు కెమేరాలో బంధించుకొన్నాడు.

''నిజమే! ఇది జీవితం! దేన్నీ ఒకేలాగ అంచనా వేయలేం! పగలూ, రాత్రీ రెండూ వుంటాయి!'' అనుకున్నాడు విజయని, కోడల్ని రెండు కళ్ళతో తృప్తిగా చూస్తూ.


# వివేకోదయా ఇనిస్టిట్యూట్ ఆఫ్ కరస్పాండెన్స్ కోర్సెస్

మసీదుఎదురుగా, ఆనందగజపతి రోడ్,

విజయనగరం - 531 202 (A.P.)

ఒకే సంవత్సరములో డైరెక్టుగా Metric, Inter, B.A., B.Com., M.A., B.Ed. పాస్ కండి.

1. Inter : VIII పాస్ అర్హులు.
2. B.A., B.Com., M.A. : S.S.C. పాస్ అర్హులు.
3. B.Ed. : గ్రాడ్యుయేట్లు అందరూ అర్హులు.

టీచింగ్ సర్వీసు అవసరం లేదు.

సీట్లు పరిమితం. తక్కువ ఫీజు అత్యున్నత పోస్టల్ శిక్షణ మా ప్రత్యేకత. రిబేషన్ కలదు. * పాస్ గ్యారంటీ గలదు.

ఈ సర్టిఫికెట్లు ప్రభుత్వ ఉద్యోగములకు, ప్రమోషన్లకు, పై చదువులకు ఉపయోగపడును.

ప్రాస్పెక్టస్ & అప్లికేషన్స్ కొరకు రూ.6/- M.O. చేయండి.

వివరాలకు:

**M.N. MOORTHY,**

*Director.*

**The largest institute of Correspondence Courses in South India (ESTD 1984)**



# నూతన యవ్వనం పొందండి

## సంతానవంతులు కండి!
## చర్మవ్యాధులనుండి విముక్తులు కండి!



దురభ్యాసముల వలన కలిగిన నరముల బలహీనత, దాంపత్య సుఖము లేక పోవుట, ఉబ్బసము, మేహ మచ్చలు, మొదలగు సమస్త దీర్ఘ వ్యాధులకు అద్భుత ఆయుర్వేద చికిత్స! పోస్టు ద్వారా చికిత్స కలదు.

క్యాంపులు: *ప్రతి ఆదివారం భీమవరం—షణ్ముఖ లాడ్జిలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6-30 గంటల వరకు *ప్రతినెల 1 మరియు 16 తేదీలలో రాజమండ్రి—హోటల్ అశోకాలో కోటగుమ్మం దగ్గర మధ్యాహ్నం 12 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు.

## డా॥ డి. మార్కండేయులు

ఆయుర్వేదభిషక్, సెక్స్ స్కిన్ స్పెషలిస్ట్

పార్కురోడ్, గుడివాడ – 521 301

ఫోన్స్ : ఆఫీసు : 522 నివాసం : 540